# గుంటూరు వార్త



# పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ

**గుంటూరు విద్య జనవరి 28 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష గుంటూరు నగరంలోని కె ఎస్ ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల మరియు అదే ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, హిందూ కాలేజ్ హై స్కూల్ , యాదవ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల నల్లపాడు లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు, పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక అమలు తీరును, 9వ తరగతి విద్యార్థుల సిలబస్ పరిశీలించారు ఆయా పాఠశాలల లో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదు పెంచేందుకు ఇప్పటినుండే గ్రామస్తులు మరియు తల్లిదండ్రుల సహకారంతో తమ క్యాచ్ మెంట్ ఏరియాలో ఉన్న విద్యార్థులందరినీ తమ పాఠశాలలో చేరే విధంగా ప్రణాళిక ఏర్పరుచుకోవాలని , ప్రవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను కృషి చేయాలని అన్నారుఈ సందర్భంగా హిందూ కాలేజీ హైస్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీలించారు ఈ సందర్భంగా వారు కోడిగుడ్లు మరియు చిక్కిలను పరిశీలించి వాటిపై ఉన్న గడువును ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పరిశీలించుకోవాలని నాణ్యత విషయంలో రాజీ పడవద్దని శ్రీ సలీం భాష అన్నారు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి నూరు శాతం జి ఎఫ్ఎల్ఎన్ సాధించాలని అన్నారు.

# పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

**నరసరావుపేట క్రైమ్, జనవరి 28 ప్రభాతవార్త:** ఓ ప్రేమ జంట తమ కుటుంబ సభ్యుల నుండి రక్షణ కల్పించవలసిందిగా బుధవారం రెండో పట్టణ పోలీసులను ఆశ్రయి ంచారు. పోలీసులు



ఇరువురి తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇరువురు మేజర్లు కావడంతో చట్టపరంగా వివాహం చేసుకున్నారని వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిందిగా ప్రేమజంట తల్లిదండ్రుకు పోలీసులు సూచించారు. నరసరావుపేటకు చెందిన దేవర ఉపేంద్ర, వినుకొండ కు చెందిన పాలపాటి పావనీలు గత కొంతకాలంగా ప్రేమించు కున్నారు. బుధవారం కనపర్తి చర్చిలో వివాహం చేసుకున్నారు. తమ తల్లిదండ్రుల నుండి రక్షణ కల్పించవలసిందిగా పోలీసుల ను ఆశ్రయించడంతో పోలీసులు ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి కథను సుఖాంతం చేశారు.

# పట్టుదలతో గ్రూప్-2లో సత్తా చాటిన వెంకటలక్ష్మీ



**కారంపూడి, జనవరి 28 ప్రభాతవార్త:** పేదరికాన్ని ఓడించి.. పట్టుదలతో గ్రూప్–2లో సత్తా చాటింది ఒప్పిచర్లకు చెందిన వల్లెపు వెంకటలక్ష్మి. వివరాల్లోకి వెళితే కారంపూడి మండలం ఒప్పిచర్లకు చెందిన వెంకటలక్ష్మి గ్రూప్–2 ఫలితాల్లో ప్రతిభను కనపరిచి విజయాన్ని అందుకున్నారు. పట్టుదల ముందు పేదరికం ఓడిపోతుందనే నిజాన్ని ఆమె నిరూపించింది. కష్టాలను తట్టుకొని, కఠిన పరిస్థితులను ఎదుర్కొని గ్రూప్–2లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చనే సందేశాన్ని సమాజానికి ఇచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుని నరమాలపాడు గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించింది. అయినా పట్టువదలక గ్రూప్–2లో విజయం సాధించి యువతకు ప్రేరణగా నిలిచారు. వివాహమై ఇద్దరు పిల్లలున్నా పట్టు వదలకుండా విజయాన్ని సాధించడం చెప్పుకోదగ్గ విషయం. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు కొండలు, రమణ, భర్త రాజు సహకారంతో సచివాలయ ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్–2లో విజయం సాధించానని పేర్కొన్నారు.

# రూ.20.49 లక్షల రికవరీ నగదు అందజేత

గుంటూరు క్రైమ్,జనవరి28 ప్రభాతవార్త: ఆన్లైన్ ట్రేడింగ్లో మోసపోయిన బాధితుడికి గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేతుల మీదుగా రూ.20.49 లక్షలు రికవరీ చేసి అందజేశారు.ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.81.20 లక్షల మోసానికి పాల్పడిన సైబర్ నేరగాళ్లు,బాధితుడి ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించి రూ.20.49 లక్షలు గుంటూరు సైబర్ క్రైమ్ పోలీసులు రికవరీ చేశారు.ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో భారీగా మోసం చేసిన ఘటనకు సంబంధించి గుంటూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో బాధితుడికి కొంత మొత్తాన్ని తిరిగి రాబట్టినట్లు జిల్లా పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 22.05.2025 తేదీన మంగళగిరి మండలం పరిధిలో బాధితుడిని నీరజ్ కుమార్, ప్రియాంక రెడ్డి అనే నిందితులు ఆన్లైన్ ట్రేడింగ్ ప్లాట్ఫామ్కు పరిచయం చేశారు. ప్రారంభంలో లాభాలు చూపించి నమ్మకం కలిగించిన అనంతరం, హర్ష వర్ధన్ అనే వ్యక్తిని పరిచయం చేశారు. అతను తనను సభ్యుడిగా పరిచయం చేసుకొని, 21 ట్రేడ్లతో కూడిన కాంట్రాక్ట్ ఆధారిత ట్రేడింగ్ స్కీమ్లో చేరాలని బాధితుడిని ఒప్పించాడు.కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారం, ప్రతి విజయవంతమైన ట్రేడ్ అనంతరం 25 శాతం కమిషన్ చెల్లించాల్సి ఉండగా, ట్రేడింగ్ మొత్తం వారి వద్దనే ఉంచుతామని నిందితులు తెలిపారు. ఈ విధంగా బాధితుడు, నీరజ్ కుమార్,ప్రియాంక రెడ్డి కలిసి 12 ట్రేడ్లు నిర్వహించి ప్రతి ట్రేడ్కు కమిషన్ చెల్లించారు.13వ ట్రేడ్ పూర్తైన తర్వాత, హర్ష వర్ధన్ అత్యధిక కమిషన్ డిమాండ్ చేయగా, బాధితుడు తక్షణమే చెల్లించలేనని, తన ట్రేడింగ్ వాలెట్లో ఉన్న 670,537.63 అమెరికన్ డాలర్ల నుంచి కమిషన్,పెనాల్టీ కట్ చేయాలని కోరాడు. అయితే కంపెనీ నిబంధనలు అనుమతించవని నిందితులు నిరాకరించారు. అదే సమయంలో నీరజ్ కుమార్,ప్రియాంక రెడ్డి కూడా మరిన్ని కమిషన్లు చెల్లించలేమని చెబుతూ ట్రేడింగ్ నిలిపివేశారు.తదనంతరం ట్రేడింగ్ వెబ్సైట్లు పని చేయకుండా పోవడంతో పాటు, హర్ష వర్ధన్ ఫోన్ నంబర్లు కూడా పనిచేయకుండా పోయాయి. ఈ విధంగా ముగ్గురు నిందితులు కలిసి ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో బాధితుడిని మోసం చేసినట్లు విచారణలో తేలింది.ఈ ఘటనకు సంబంధించి బాధితుడు 23.09.2025 తేదీ సాయంత్రం 7.30 గంటలకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు సైబర్ పోర్టల్లో కూడా ఫిర్యాదు నమోదు చేశారు. ఈ మోసంలో బాధితుడు మొత్తం రూ.81,20, 277/ నష్టం చవిచూశాడు.కోర్టు ఆదేశాలతో గుంటూరు సైబర్ సెల్ చేపట్టిన దర్యాప్తు ద్వారా ఇప్పటివరకు రూ.20,49,090/ మొత్తాన్ని రికవరీ చేసి,బుధవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేతుల మీదుగా బాధితుడికి తిరిగి చెల్లించినట్లు సైబర్ క్రైమ్ సీఐ నిస్సార్ బాషా తెలిపారు. మిగిలిన మొత్తాన్ని రికవరీ చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.సైబర్ మోసగాళ్ల చేతిలో నష్టపోయానని పోలీస్ వారికి ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి, కొంతమేరకైనా తనకు న్యాయం చేశారని, ఈ ఘటనపై చొరవ చూపిన ఎస్పీ, జిల్లా ఐటి కోర్ సీఐ నిస్సార్ బాషా, మహిళా కానిస్టేబుల్ అరుణకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.ప్రజలకు సూచన: అనుమానాస్పద ఆన్లైన్ ట్రేడింగ్ ప్లాట్ఫామ్లను నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని, టెలిగ్రామ్ ఆన్లైన్ ట్రేడింగ్ గ్రూపులో చేరవద్దని, అధిక లాభాల ఆశ చూపే స్కీమ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు.

# కిల్కారి సేవల పై అవగాహన

**అమరావతి, జనవరి 28 (ప్రభాతవార్త) :** కర్లపూడి గ్రామం లో జరిగిన ఇమ్యూనైజషన్ కీ వచ్చిన గర్భిణీలు బాలింతలు కీ కిల్కారి సేవలు గురించి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు వివరించారు. కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ని గర్భిణీలు, బాలింతలు మొబైల్ ఫోన్ లో సేవ్ చేసుకోవాలి అన్ని సూచించారు. మరల వినాలి అనుకుంటే 14423 లేదా 18005321255 టోల్ ఫ్రీ నంబర్స్ కీ చేసి వినవచ్చు.కిల్కారి కాల్ నెలకు ఒకసారి వాయిస్ ద్వారా తల్లి బిడ్డల సంరక్షణ గురించి చెపుతారు. ఈ కిల్కారి కాల్ లో గర్భిణీ తీసుకోవలిసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి, హై రిస్క్ గురించి, బర్త్ ప్లాన్,



టీకాలు గురించి, ఫ్యామిలీ ప్లానింగ్ గురించి, రక్తహీనత గురించి చెపుతారు. కిల్కారి కాల్ గర్భిణీ అయినా 4 నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి. ఈ కిల్కారి కాల్ సేవలను ప్రతి గర్భిణీ మరియు బాలింత ఉపయోగించుకోవాలిని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్ హెచ్ పి సంధ్య రాణి,ఏఎంఎం ఉదయ్ లక్ష్మి,ఆశలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఎంపీటీసీ భర్త కిడ్నాప్

**నరసరావుపేట క్రైమ్, జనవరి 28 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బమ్మ భర్త చంటిగారి కృపాకర్ కిడ్నాప్నరసరావుపేటలోని వినుకొండ రోడ్డులో ఉన్న నవయుగ లాడ్జ్ దగ్గర కృపాకర్ను ఎత్తుకెళ్లిన దుండగులు.ఈ నెల 31న జరగనున్న ఎంపీపీ ఎన్నికల నేపథ్యంలోనే కిడ్నాప్ జరిగినట్లు పోలీసుల ప్రాథమిక నిర్ధారణ.నంద్యాల జిల్లా కు చెందిన గుల్లా సురేష్ యాదవ్ మరికొందరితో కలిసి హోండా అమేజ్ కారులో వచ్చి బలవంతంగా తీసుకెళ్లినట్లు ఫిర్యాదు.జూపాడు బంగ్లా మండలంలోని ఎంపీటీసీల రాజకీయ మార్పులు, గిడిశక్తిళిదిశి మధ్య నెలకొన్న ఉత్కంఠే ఈ కిడ్నాప్నకు కారణమని సమాచారం.మోతె పెద్దన్న ఫిర్యాదుతో నరసరావుపేట వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపునిందితుడిపై తీవిళీ సెక్షన్ 137(2) కింద కేసు నమోదు చేసిన ఎస్ఐ అరుణ.

## రహదారి విస్తరణలో భూ యజమానులకు అందని
# నష్ట పరిహారం

**రేపల్లె-ప్రభాతవార్త**

ప్రజోపయోగకరమైన అభివృద్ధి పనులకు అవసరమైన ఆస్తులను సేకరించే ప్రభుత్వ అధికారులు బాధిత యజమానులకు నష్ట పరిహారం చెల్ ్లంచకపోగా ట్రాన్స్ ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్(టిడిఆర్) బాండ్స్ అందజేయడంలోనూ మీనమేషాలు లెక్కిస్తున్నారు.రహదారుల విస్తరణలో నివాసాలు కోల్పోతే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి.సంవత్సరాల కాలం దొర్లిపోతున్నా బాధితులకు న్యాయం జరగని పరిస్థితి రేపల్లె పట్టణంలో నెలకొంది.పురపాలక సంఘంలోని 3,4,5 వార్డుల పరిధిలో గల అరవపల్లి రహదారి విస్తరణకు ప్రభుత్వ యంత్రాంగం ముందుకువచ్చింది.రేపల్లె మున్సిపల్ అధికారుల నుంచి 93 మంది నోటీసులు అందుకున్నారు.2022 సంవత్సరం జూన్ 2వ తేదీ నోటీసులను పరిశీలించిన భూయజమానులు తమ స్థలాన్ని రహదారి విస్తరణ కోసం అప్పజెప్పేందుకు అంగీకార పత్రం అందజేశారు.మున్సిపల్ శాఖ అధికారులు నిర్ణయించిన హద్దు వరకు ఎటువంటి కట్టడాలు లేకుండా ఖాళీ స్థలాన్ని భూ యజమానులు వదిలేశారు.తమకు చెందిన పక్కా భవనాలను మార్జిన్ వరకు తొలగించారు.రహదారి విస్తరణ కారణంగా భూమి,ఇళ్ళ యజమానులకు రూ.కోటి 94 లక్షల 68 వేల 266 నష్టం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఏర్పడింది.రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయి.ఇరుకుగా ఉండే రహదారి 60 అడుగుల విస్తీర్ణంలో ఏర్పడింది.సైడు కాల్వలు,రోడ్డు మధ్యలో డివైడరు,వీధి లైటింగ్ తదితర సౌకర్యాలు విస్తరణ రహదారిలో కల్పించారు.ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించింది.రేపలె-గుంటూరు రహదారి నుంచి అరవపల్లి వైపుకు వెళ్ళే సువిశాలమైన రహదారి వినియోగంలోకి వచ్చి 3 సంవత్సరాలు దాటినా ఆ రహదారి కోసం ఇళ్ళు, స్థలాలను కోల్పోయిన వారు తమకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు.తమ సమస్యను మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ల దృష్టికి తీసుకువెళ్ళారు.ప్రతి సోమవారం జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వివిధ స్థాయిల అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు.అయినప్పటికీ ఎటువంటి స్పందన లభించని కారణంగా బాధితులు ఆందోళన చెందుతున్నారు.రవాణా సౌకర్యానికి ఇబ్బంది లేని విధంగా అధికార యంత్రాంగం అడిగినదేతడవుగా తమ భూములను అప్పగిస్తే తమ గురించి పట్టించుకోరేమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు.నిర్వాసితులకు మార్కెట్ విలువ ప్రకారం నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంది.పరిహారం అందించకుండానే స్థలాలను రేపల్లె పురపాలక సంఘం అధికారులు స్వాధీనం చేసుకుని యజమానులతో రేపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయించారు.బాధితులకు నష్ట పరిహారం కోసం ఎదురుచూపు మాత్రమే మిగిలింది.నష్ట పరిహారం కోసం రేషన్కార్డు,ఆధార్,ఓటరు కార్డు, పాన్కార్డు, బ్యాంకు ఖాతా తదితర పత్రాలను అధికారులకు సమర్పించాలనే నిబంధన ఉంది.రహదారుల భవనాల శాఖ లేదా మున్సిపల్ శాఖలో ఎవరు నష్టపరిహారం చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని భూయజమానులు పేర్కొంటున్నారు.ఏదొక శాఖకు ప్రభుత్వమే నిధులను విడుదల చేస్తే నష్టపరిహారం చెల్లింపునకు మార్గం ఏర్పాడుతుంది.

**టిడిఆర్ బాండ్ల మంజూరులో తీవ్ర ఆలస్యం..**

టిడిఆర్ బాండ్ల పంపిణీలో కాలయాపన జరుగుతోంది. రేపల్లె-గుంటూరు రహదారి నుంచి అరవపల్లి రోడ్లో లోయవారి వీధి వరకు జీఓ ఎంఎస్ నెం.485, 19.9.2000 ప్రకారం 40 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్గా నమోదై ఉంది.రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ ఆర్.డి.పి నెంబర్ 06/2022(గుంటూరు) 18.5.2022 ప్రకారం 60 అడుగుల రహదారిగా అనుమతి పొంది విస్తరణ జరిగింది.మాస్టర్ ప్లాన్ మార్పులను సరిచేయాల్సి ఉంది.ప్రతిపాదిత



భూ వినియోగ మార్పు దరఖాస్తును బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారులకు,ఎం.ఎ,యుడి ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపడం జరిగిందని జీవో జారీ అయిన వెంటనే టిడిఆర్ బాండ్లు మంజూరు చేస్తామని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు తెలియజేస్తున్నారు.టిడిఆర్ బాండ్ల మంజూరు కోరుతూ పినపాల సత్యసాయిబాబు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీ అందజేయగా మున్సిపల్ కమిషనర్ సమాధానమిచ్చారు.1:400 రేషియోలో టిడిఆర్ బాండ్లు మంజూరు చేయాల్సి ఉంది. గతంలో రేపల్లె-గుంటూరు రహదారిలోని ఓల్డుటౌన్లో రహదారి విస్తరణ పనులు జరిగాయి.ఆ సమయంలో అక్కడి భూయజమానులకు టిడిఆర్ బాండ్లును పంపిణీ చేశారు.నష్టపోయిన ఆస్తిపరులు టిడిఆర్ బాండ్స్ను విక్రయించేందుకు బిల్డర్లను ఆశ్రయించగా లక్ష రూపాయల విలువ ఉన్న బాండ్లను రూ.40 వేలకు మాత్రమే కొంటామని చెప్పడంతో ఆవేదనకు గురయ్యారు.ఇటువంటి సంఘటనలను దృష్టిలో ఉంచుకుని అరవపల్లి రోడ్లోని భూయజమానులు ఏమంటున్నారంటే బిల్డర్లే లాభపడేలా ఉన్నందున టిడిఆర్ బాండ్లను బ్యాంకులో తనఖా పెట్టుకునేందుకు ప్రభుత్వం అనుమతినివ్వాలని లేదంటే టిడిఆర్ బాండ్స్కు బదులు నష్టపరిహారాన్ని తమ బ్యాంకు ఖాతాలకు జమచేస్తే ఎటువంటి సమస్య తలెత్తదని సూచిస్తున్నారు.

# భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

గుంటూరు క్రైమ్, జనవరి28,ప్రభాతవార్త:మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేదీన గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జిజిహెచ్)లో గుంటూరు మెడికల్ కాలేజీ అలుమ్ని ఆఫ్ నార్త్ అమెరికా (జింఖానా) వారి సౌజన్యంతో నిర్మితమైన "డా. కానూరు జింఖానా మాతా శిశు సంరక్షణ



ఆసుపత్రి భవనం"ను ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, రాకపోకల మార్గాల (రూట్ మ్యాప్) పరిశీలన కోసం బుధవారం గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఇతర అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ పర్యటించారు.ముఖ్యమంత్రి పర్యటనను సురక్షితంగా, సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వీవీఐపీ రూట్ ఏర్పాట్లు, సభా ప్రాంగణ భద్రత వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన సూచనలు సంబంధిత శాఖల అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయ, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. ఎస్.ఎస్.వి. రమణ,రెవెన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాసరావు,ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, జింఖానా ప్రతినిధులు బాబుల్ రెడ్డి, రామ కోటేశ్వరరావు,జిల్లా పౌర సరఫరాల అధికారి పి. కోమలి పద్మ, ఉప రవాణా కమిషనర్ సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేమూరు నుండి గ్రూప్-2కు ఇద్దరు ఎంపిక

**వేమూరు జనవరి 28 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ టూ ఫలితాల ద్వారా బాపట్ల జిల్లా వేమూరు మండలం వేమూరు, వరహాపురం గ్రామాలకు చెందిన యువతి, యువకునికి గ్రూప్–2 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. వీరిలో వేమూరు గ్రామానికి చెందిన కోగంటి లవకుమార్ కుమార్తె





తిరుమల లక్ష్మీసాయి ప్రసన్న 2024లో గ్రూపు 2 నోటిఫికేషన్ హాజరై సెలెక్ట్ కావడంతో జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్లో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్లో ఏఎస్ఓగా అర్హత సాధించింది. వేమూరులో ప్రాథమిక విద్య కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్లో అభ్యశించి అనంతరం టెన్త్ వరకు వరంగల్లో ఇంటర్, విజయవాడ నారాయణ కళాశాలలో చదివి తదుపరి ఎన్ఐటి నాగపూర్లో బీటెక్ చేరి మైనింగ్ బ్రాంచ్ కోర్సు పూర్తి చేసుకుని 2018లో వేదాంత గ్రూప్లో రెండున్నర సంవత్సరాలు ఉద్యోగం చేసింది. అనంతరం సివిల్స్ కోచింగ్ తీసుకుని 2024లో గ్రూప్ 2 నోటిఫికేషన్కు హాజరై సెలెక్ట్ కావడంతో రాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియల్లోని జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్కు ఏఎస్ఓగా ప్రభుత్వం ఉద్యోగ అవకాశాన్ని సాధించింది. ఈ సందర్భంగా సాయి ప్రసన్న విలేఖర్లతో మాట్లాడుతూ సివిల్స్ పై ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలన్న ఆలోచనతో కష్టపడి గ్రూప్–2పరీక్ష రాయడం జరిగిందన్నారు. ప్రాథమిక విద్య అభ్యాసంలో నాటి గురువు కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్ అధినేత జొన్నలగడ్డ విజయబాబు తనకు అందించిన విద్యా ప్రోత్సాహం తనను ఈ స్థాయికి చేర్చిందని పేర్కొంది. ఈ సందర్భంగా విజయబాబుతో పాటు వివిధ స్థాయిలో తనకు విద్యను నేర్పిన గురువులందరికి కృతజ్ఞతలు తెలియజేసింది. వరహాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి కట్టా పేరయ్య కుమారుడు బాల వికాస్ గ్రూప్ 2ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్గా అర్హత సాధించాడు. వైజాక్లో బీటెక్ చదివిన బాల వికాస్ యూకేలో ఎంఎస్ పూరి చేశాడు. అనంతరం సివిల్స్ లోమెయిన్పాస్ అయ్యాడు. 2024లో గ్రూప్ 2 నోటిఫికేషన్కు హాజరై సెలెక్ట్ కావడంతో ప్రభుత్వ ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్గా ప్రభుత్వం నుండి ఉద్యోగ అర్హతను సాధించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఉన్నత చదువులకు వెళ్ళి సమాజానికి సేవ చేయాలనే దృక్పదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన కోర్సులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రూప్–2ద్వారా తనకు ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తనకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. వేమూరు నుండి ఇరువురు అభ్యర్థులు గ్రూప్–2కు సెలెక్ట్ కావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు.

## సంచలనం రేకెత్తించిన ఇన్స్పెక్షన్ బంగ్లా కాల్పుల
# హత్య కేసు కొట్టివేత

**గుంటూరు లీగల్, జనవరి 28, ప్రభాతవార్త:** ఆర్ అండ్ బి బంగ్లాలో జరిగిన పాలపాటి సత్యనారాయణ సత్యం(52) హత్య కేసును కొట్టివేస్తూ గుంటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరు గ్రామానికి చెందిన పాలపాటి సత్య నారాయణ సత్యం (52) కుమారుడు రఘుకి, చిలకలూరిపేటకు చెందిన మల్లెల సత్య నారాయణ కుమార్తె మాధవితో వివాహం జరిగింది. మాధవి కుటుంబ వివాదాల నేపథ్యంలో పుట్టింట్లో ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయంలో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. 2010 జూలై 5వ తేదీన వివాదాన్ని పరిష్కరించుకునే క్రమంలో గుంటూరు ఇన్స్పెక్షన్ బంగ్లాకి వచ్చిన సత్యంపై, పథకం ప్రకారం మల్లెల అనుచరులు కాల్పులు జరిపి హత మార్చారని తొలుత నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పట్లో ఈ కేసు సంచలనం రేకెత్తించింది. 15 ఏళ్లుగా కేసు అనేక మలుపులు తిరిగింది. దర్యాప్తు సరిగా జరగటం లేదని, సత్యం కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణల నేపథ్యంలో కేసును సిఐడి పోలీసులకు అప్పగించారు. చివరగా సిఐడి పోలీసులు మూడవ చార్జిషీట్ దాఖలు చేశారు. నిందితులుగా మల్లెల సత్యనారాయణ, కోపోలు ప్రభాకర్ రావు, గద్దం నాగభూషణం, అజయ్ కుమార్ రాయ్, విద్య బహుదూర్ రాయ్, కృష్ణ కుమార్ సింగ్, కోడే రామబ్రహ్మం, షేక్ గాలిబ్ సాహెబ్, వెన్నా దామోదర్, బైరెడ్డి సాంబశివరావు, అఖిలేష్ కుమార్ మిశ్రా, లాల్ బహుదూర్ తివారి, హరి విలాస్ యాదవ్ లను నిందితులుగా పేర్కొంటూ అప్పటి సిఐడి డిఎస్పి కే.దేముడు చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ జరుగుతుండగా పలువురు నిందితులు చనిపోగా, గాలిబ్ సాహెబ్, వెన్నా దామోదర్ లను కేసు నుండి తొలగించారు. చివరగా విచారణ ఖైదీగా కొనసాగుతున్న గద్దం నాగభూషణం, కృష్ణ కుమార్ సింగ్, అఖిలేష్ కుమార్ మిశ్రా, లాల్ బహుదూర్ తివారిలపై విచారణ జరిగింది. ప్రాసిక్యూషన్ ఈ కేసులో నేరం రుజువు చేయలేకపోవడంతో ఈ నలుగురిపై కేసులు కొట్టివేస్తూ అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ తీర్పు చెప్పారు. ఈ కేసులో సీనియర్ క్రిమినల్ న్యాయవాదులు సోమసాని బ్రహ్మానందరెడ్డి, కారంకి లక్ష్మీ నారాయణ, దాసరి ఉమామహేశ్వరరావు, డి.నాగబాబు డిఫెన్స్ నిర్వహించారు.

# బాపట్ల సేవా సేతు ద్వారా జిల్లా ప్రజలకు అభివృద్ధి ఫలాలు

## బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్కుమార్

**బాపట్ల, జనవరి28, ప్రభాతవార్త:** బాపట్ల సేవా సేతు ద్వారా జిల్లా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. బాపట్ల జిల్లా కొరకు రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్ విలువైన విరాళాలిచ్చే దాతలకు వేదికగా ఈ వెబ్ సైట్ నిలుస్తుందన్నారు. వెబ్ సైట్ రూపొందించడంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి యశ్వంత్ విశేషంగా కృషి చేశారన్నారు. బాపట్ల జిల్లాకు





అమలు తీరుపై సంక్షేమ శాఖల అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో పరిష్కారానికి శ్రీకారం చుట్టామని కలెక్టర్ స్పష్టం చేశారు. బాపట్ల,ఈఎల్91.కామ్ అనే వెబ్ సైట్ ను ఆవిష్కరించామని దీనిని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలలోని విద్యార్థుల సమస్యలను గుర్తించి వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలన్నారు. మీ ప్రత్యేకంగా లోగో రూపొందించాలన్నారు. ప్రజలకు నిరంతరం ఈ వెబ్ సైట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రాథమికంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, బాలసదన్, బదిరుల పాఠశాల విద్యార్థులకు అవసరాలను గుర్తించి నిక్షిప్తం చేయాలన్నారు. .ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి కే సత్యనారాయణ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, బీసీ సంక్షేమ అధికారిని శివలీల, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి యశ్వంత్, వసతి గృహ సంక్షేమ అధికారులు, పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త

## ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ప్రవేశపెట్టాలి

**రేపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:** రేపల్లె రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్, వికారాబాద్ ప్రాంతాలకు మాత్రమే ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయని మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టాలని రేపల్లె పట్టణ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్‌బాబు కోరారు.బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 110 సంవత్సరాల చరిత్ర కలిగిన రేపల్లె-తెనాలి బ్రాంచ్ రైలు మార్గం నుంచి ప్రయాణికులకు అవసరమైన ఎక్స్‌ప్రెస్‌లు లేకపోవడం విచారకరమన్నారు.కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం, చల్లపల్లి,మోపిదేవి,నాగాయలంక, హంసలదీవి ప్రాంతాల ప్రయాణికులు కూడా రేపల్లె రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణిస్తున్నారని ఆయన చెప్పారు. విశాఖపట్టణం,చెన్నై,బెంగళూరు,తిరుపతి,షిర్డీ,నరసాపురం తదితర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టాలని దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పట్టణ ఆదర్శవేదిక అధ్యక్షుడు బి.వి.మోహనరావు,కూనపురెడ్డి వెంకటేశ్వర్లు, కొడాలి ఆనంద్‌రావు, జి.సాంబశివరావు,నల్లూరు

## జిల్లా దేవాదాయశాఖ అధికారిగా ఎం నాగయ్య

**బాపట్ల, జనవరి28,ప్రభాతవార్త:** జిల్లా దేవాదాయ శాఖ అధికారిగా ఎం నాగయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఆయన బాధ్యతలు చేపట్టారు.



## ఇండోర్ స్టేడియంను పరిశీలించిన కలెక్టర్

**బాపట్ల, జనవరి28, ప్రభాతవార్త:** యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.బుధవారం రాత్రి బాపట్ల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు.. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడా వసతుల మెరుగుదల కోసం సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఉన్న క్రీడా వసతులు, మౌలిక సదుపాయాల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల అమలు తదితర అంశాలను పరిశీలించారు.స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో నేరుగా మాట్లాడి వారి అనుభవాలు, అవసరాలు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాసరావు, కోచ్‌లు,క్రీడాకారులు, స్టేడియం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులను ఖాతరు చేయని

# గ్యాస్ ఏజన్సీలు

### దోపిడీకి గురవుతున్న గ్యాస్ వినియోగదారులు

రేపల్లె-ప్రభాతవార్త

ప్రభుత్వ అధికారుల నిఘా లోపంతో గ్యాస్ వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.కొన్ని గ్యాస్ ఏజన్సీల నిర్వాకంతో గ్యాస్ సిలిండర్ డెలివరీ సిబ్బంది ఇష్టారాజ్యంగా అధిక ఛార్జీలు వసూలు చేయడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అదనపు ఛార్జీలు చెల్లించవద్దని అధికారులు ఆదేశిస్తున్నప్పటికీ వినియోగదారులను వత్తిడికి గురిచేసి వసూలు చేస్తూనే ఉన్నారు.ఎవరైనా నిబంధనలు గుర్తుచేస్తే సిలిండర్ డెలివరీ సిబ్బంది చిర్రుబుర్రులాడుతున్నారు. తాము మోసపోతున్న విషయాన్ని గ్యాస్ ఏజన్సీల కార్యాలయాలకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే మీకిష్టమైతే చెల్లించవచ్చని లేదంటే ఇకమీదట అలా అధిక ఛార్జీలు వసూలు చేయకుండా చూస్తామని ఫిర్యాదుదారులకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.5 కి.మీ లోపు ఉచిత డెలివరీ నిబంధన సైతం అమలుకావడం లేదు.గ్యాస్ గోడౌన్ నుంచి సిలిండర్‌లోడు వాహనం బయలు దేరితే అదనపు ఛార్జీలు చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. సిలిండర్ డెలివరీకి రశీదులోని డబ్బు మాత్రమే చెల్లించాలనే నిబంధనకు నీరుగారిపోతోంది.నిబంధనను ఉల్లంఘిస్తే నిర్దేశించిన 1967,18002333555 టోల్ ఫ్రీ నెంబర్లకు ప్రయత్నించినా ఫలితం కనిపించడంలేదని వినియోగదారులు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్యాస్ వినియోగదారుల ఫిర్యాదులు స్వీకరించేందుకు పౌరసరఫరాల శాఖ కాల్ సెంటర్, మార్కెటింగ్ శాఖకు టోల్ ఫ్రీ నెంబర్లు కేటాయించినా ఎటువంటి స్పందన లేని కారణంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ సిబ్బంది లో కొందరు ఎటువంటి భయం లేకుండా అధిక ఛార్జీల వసూళ్ళను కొనసాగిస్తున్నారు.సిలిండర్ డెలివరీ చేసినందుకు అదనంగా డబ్బులు వసూలు చేసే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారుల హెచ్చరికలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి.

**గ్యాస్ సిలిండర్ డెలివరీ నిబంధనలు..**

గ్యాస్ సిలిండర్ పంపిణీకి అదనపు ఛార్జీల వసూళ్ళపై ప్రభుత్వం నిబంధనలు విధించింది.గ్యాస్ డీలర్ దగ్గర నుంచి 5 కిలో మీటర్లలోపు దూరం వరకు ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదు.5 కిలో మీటర్ల దూరం నుంచి 15 కిలో మీటర్ల దూరం వరకు రూ.20 మాత్రమే వసూలు చేయాలి.15 కిమీ దూరం దాటితే గ్యాస్ ధరపై అదనంగా రూ.30 చెల్లించాలి. నిబంధనలు ఇలా ఉంటే క్షేత్రస్థాయిలో వినియోగదారులు సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నారు.5 కి.మీ లోపు గ్యాస్ సిలిండర్ పొందేవారు సైతం నష్టపోతున్నారు.రశీదుపై గ్యాస్ సిలిండర్ ధర రూ.875.5 ఉంటే రూ.920 వసూలు చేస్తున్నారు.గ్యాస్ వినియోగదారుడు అదనంగా 44.5 చెల్లించాల్సి వస్తోంది. నిబంధన ప్రకారం 5 కి.మీ దాటాక చెల్లించాల్సిన అదనపు ఛార్జీల విషయంలోనూ వినియోగదారులపై అదనపు ఛార్జీల భారాన్ని కొందరు గ్యాస్ సిలిండర్ డెలివరీ సిబ్బంది మోపుతున్నారు. ఇష్టారాజ్యంగా వసూలు చేయడాన్ని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడంలేదని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.గ్యాస్ ఏజన్సీల నిర్వాహకులు మాత్రం గ్యాస్ డెలివరీ సిబ్బందికి టిప్పులు ఇస్తే కంపెనీకి ఎటువంటి సంబంధం లేదని రశీదు వెనుక నిబంధన చూపుతున్నారు.సిలిండర్ తీసుకునే సమయంలో సీలు,తూకము,లీకేజీ సరిచూసుకోవాని సూచిస్తున్నారు.ఈ నిబంధనలను ప్రస్తావించినప్పటికీ గ్యాస్ పంపిణీకి సంబంధించి కొందరి చేతివాటం కారణంగా వినియోగదారులకు ఆర్థిక నష్టం ఏర్పడుతోంది.

**పౌరసరఫరాల శాఖ మంత్రి స్పందించాలి..**

గృహ,వాణిజ్య అవసరాలకు వంట ఇంధనంగా ప్రజలు గ్యాస్ సిలిండర్లు(ఎల్‌పిజి) వినియోగిస్తున్నారు.ఇళ్ళలో వంట చేసుకోవడానికి ఎల్‌పిజిసిలిండర్లపైనే ఆధారపడుతున్నారు.వాణిజ్య, పారిశ్రామిక, వాహనాలలో గ్యాస్ వినియోగం పెరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్యాస్ వినియోగదారులకు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించాలని నిర్ణయించింది. అర్హులైన మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారు.ఈ పథకం మహిళలను ఎంతగానో ఆకర్షించింది. లబ్ధిదారులు ముందుగా గ్యాస్ డబ్బు చెల్లించి సిలిండర్ పొందే విధంగా నిబంధన విధించారు.అనంతరం సిలిండర్ సబ్సిడీ లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో సిబ్బందికి అదనపు ఛార్జీలు చెల్లించడం తప్పనిసరిగా మారింది. సిలిండర్ రశీదుపై ఉన్న బిల్లు మాత్రమే సబ్సిడీ కింద లబ్ధిదారులు పొందటం జరుగుతోంది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జోక్యం చేసుకుని గ్యాస్ సిలిండర్ల పంపిణీ,నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఛార్జీల వసూలు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : అనగాని శివప్రసాద్

**చెరుకుపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే



కూటమి ప్రభుత్వం ప్రధాన దయమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని జొన్నలగడ్డ వారి పాలెం నుండి పొదిలివారిపాలెం వరకు కోటి 50 లక్షల రూపాయల ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి పులి నాగమల్లేశ్వరి అధ్యక్షత వహించారు. దశాబ్దాల కాలంగా నాలుగు గ్రామాల మధ్య సరైన రహదారి నిర్మాణం లేక అవస్థలు పడుతున్నారని రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్మాణదారులకు సూచించారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు ఇప్పటికే పూర్తిగా వచ్చిందని ప్రజలందరూ కూడా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, జనసేన పార్టీ కన్వీనర్ మత్తి భాస్కరరావు, రాష్ట్ర నాయకులు దివి రాంబాబు, డీసీ చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి, కొనకాల రవి కిరణ్, పూషడపు కుమారస్వామి, ఈవూరి దుర్గాప్రసాద్, పీటా వెంకటేశ్వర్లు, అనగాని ఆంజనేయులు ,గాదె సాంబశివరావు, పూల సాంబయ్య, యేమినేని కోటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలి : కొనకాల రవికిరణ్

**చెరుకుపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :** గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారు ఎంతగానో కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు కొనకాల రవి కిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని కామినేని వారి పాలెంలో ఆరు లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి పులి నాగమల్లేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు



అనగాని సత్య ప్రసాద్, అనగాని శివప్రసాద్ సోదరులు ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రమైన వాతావరణంలో ఆదర్శ వంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఈవూరి దుర్గాప్రసాద్, పీటా వెంకటేశ్వర్లు, బొలగాని సుబ్బారావు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు

# కూటమి ప్రభుత్వం కృషి

**నిజాంపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రజలకు నిత్యం అవసరమైనటువంటి తాగునీరు, రోడ్లు వంటి సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు.



బుధవారం మండలంలోని ఆముదాలపల్లి, దిండి, నిజాంపట్నం పంచాయితీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు మొదలైన వాటిని నిర్మిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. దిండి పరిశావారి పాలెం నుంచి బీచ్ వరకు రూ.2కోట్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణానికి ఆముదాలపల్లిలో రూ.27 లక్షలతో, కొమరవోలులో రూ.16.73లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి, కోసూరివారిపాలెం ఆర్అండ్‌బి రహదారి నుంచి దేవర గుడివరకు నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణానికి, బిసి గురుకుల పాఠశాలలో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, జనసేన రేపల్లె నియోజకవర్గ పిఓసి మత్తి భాస్కరావు, సర్పంచ్‌లు జయలక్ష్మీ, పోలేరమ్మలు, కేసన రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షుడు నరేష్, మాజీ సర్పంచ్ పంచికట్ల వెంకటేశ్వరరావు, మరకా ముసలయ్య, తెదెపా, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికి సమగ్ర ప్రణాళికలు,అంచనాలు రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**బాపట్ల, జనవరి28, ప్రభాతవార్త:** పర్యాటక రంగం మాస్టర్ ప్లాన్ లో ఉన్న రహదారుల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిలు, అంచనాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి రహదారుల



నిర్మాణ పనులపై సంబంధితశాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులు బాగుంటే సుఖమయ ప్రయాణం సాగుతుందన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారులన్నీ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. గుంతల రహిత రహదారణ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ దిశగా రహదారులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాకు కొత్తగా మంజూరైన రహదారులు నాణ్యతతో నిర్మించాలన్నారు. రహదారులకు అత్యవసర మరమ్మత్తులపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాస్కి ద్వారా మంజూరైన రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన స్థలాలు త్వరగా గుర్తించి, నిర్మాణ పనులు రెండు వారాలలో ప్రారంభించాలన్నారు. 210 కేంద్రాలలో 31 కేంద్రాలకు స్థలాలు లేవన్నారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి స్థలాల కేటాయింపులు జరగాలన్నారు. ఆక్వా పార్కు నిర్మాణ పనులు మే నెలలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆటిజం కేంద్రాల నిర్మాణం, భవిత కేంద్రాల అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలన్నారు. 23 ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖల వసతి గృహాల నిర్మాణ పనులు, మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం శ్రీ పథకం కింద మంజూరైన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇంచార్జి ఈఇ నలిని, డిఈలు అరుణకుమారి, రాజేష్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సాధికారత అధికారులు సత్యనారాయణ, అబ్బులు, శివలీల, మత్స్యశాఖ జెడి గాలి దేముడు, తదితర శాఖల తదితరులు పాల్గొన్నారు.

## మితిమీరిన యూరియాతో భూసారానికి ముప్పు

**రేపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:** అధికంగా యూరియా వినియోగిస్తే నత్రజని,భాస్వరం, పొటాషియం పోషకాల సమతుల్యత దెబ్బతిని భూసారం తగ్గుతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం.విజయనిర్మల చెప్పారు.బుధవారం మండలంలోని పేటేరులో పొలం పిలుస్తోంది




కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైట్రేట్ కలుషిత నీరు శిశువులలో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి వ్యాధులకు కారణమవుతుందన్నారు. భూమిలో ఉపయోగకరమైన సూక్ష్మజీవులు తగ్గి మట్టి జీవశక్తి కోల్పోతుందన్నారు.రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.లక్ష్మి మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు యాజమాన్యం గురించి రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు.బంగారు తీగ నివారణ,రబీ పంటలైన మొక్కజొన్న,జొన్న,మినుము, పెసర పంటలలో పోషక యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.మహేష్‌బాబు, కె.రాయల్, వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## బాపట్ల మండల విద్యాఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేసిన సౌజన్య

**బాపట్ల, జనవరి28, ప్రభాతవార్త:** బాపట్ల మండల విద్యా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసిన వెదుళ్ళపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య అభినందనీయమని మండల విద్యాశాఖ



అధికారి ఎస్ నిరంజన్ అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమగ్ర శిక్ష మనబడి మాసపత్రిక ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ద్వారా మనబడి మాసపత్రికలో ఎడ్యుటైన్మెంట్ అనే శీర్షిక ద్వారా" న్యూ ట్రెండ్ సెట్ చేసిన టీచర్స్" అని వినూత్న పద్ధతుల ద్వారా బోధన చేస్తున్న టీచర్లను గుర్తించి ప్రతి నెల ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ శీర్షికలో బాపట్ల మండలం వృక్షనగర్ వెదుళ్ళపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న యాతం సౌజన్య శీర్షిక ను ఫోటోతో ప్రచురితమైందన్నారు. వృత్తి ధర్మాన్ని అంకితభావంతో నిర్వహిస్తూ విద్యార్థులకు సులువైన వినూత్న బోధనను అందిస్తూ విద్యార్థులు విద్య పట్ల ఆకర్షితులయ్యేలా వారి విద్యాభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తున్నారని ఆయన కొనియాడారు. గ్యారంటీడ్ ఎఫ్ ఎల్ ఎన్ ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ తరగతులలో స్టేట్ కీ రిసోర్స్ పర్సన్ గా ఉపాధ్యాయులకు శిక్షణ అందించారన్నారు. 2025 డిఎస్సి నూతన ఉపాధ్యాయులకు ఇండక్షన్ ట్రైనింగ్ లో శిక్షణ అందించడంలో స్టేట్ అబ్జర్వర్ గా వ్యవహరించారని ఆయన తెలిపారు. ఈ ఆవిష్కరణలో సీఆర్పీలు నాగరాజు ,హరిత ,ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణం

**నగరం, జనవరి28, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పాధాన్యం ఇస్తుందని టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు.బుధవారం స్థానిక మండల పరిధిలోని కొలగానివారిపాలెం పంచాయితీ నండి ధూళిపూడి రోడ్డు వరకు 2కోట్ల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్లు ,త్రాగునీరు ,మౌలికవసతులు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం



అడుగులు వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిచడమే కాకుండా ,గ్రామాలను అభివృద్ధి చెందేలా ప్రణాళిక రూపొందిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ పీఓసీ మత్తి బాస్కర్, ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు,పంచాయితీ సర్పంచ్ బీమా శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షులు చింతల సుబ్బారావు ,సహాయ ఇంజనీర్ శేఖర్,మాజీ జడ్పీటీసీ మేకా వెంకటశివరామ కృష్ణ,మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, సచివాలయ సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఉల్లిపాలెం పాఠశాలలో స్వచ్ఛరథం ప్రారంభం

**నగరం, జనవరి28, ప్రభాతవార్త:** గ్రామాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు అన్నారు.బుధవారం స్థానిక మండలపరిధిలోని ఉల్లిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు స్వచ్ఛ రథలు డైవేస్ట్‌ను తీసుకుని నిత్యవసర సరుకులు వస్తు మార్పిడి పద్ధతిలో స్వచ్ఛ రథం ద్వారా అంద జేయటం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ స్వచ్ఛ రథం ద్వారా అందిచే సరుకులు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.



## ఆధ్యాత్మికవేత్త సీతారామయ్య సేవలు చిరస్మరణీయం : తూనుగుంట్ల సాయిబాబా

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 28, ప్రభాతవార్త:** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పాలకుర్తి సీతారామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.బుధవారం భట్టిప్రోలులోని శ్రీ వాసవి దేవాలయంలో సీతారామయ్య 32వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె మానేపల్లి లక్ష్మీసరోజిని ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ ఆడిటర్ స్వర్గీయ మానేపల్లి నరసింహారావు మామయ్య పాలకుర్తి సీతారామయ్య వర్ధంతి కార్యక్రమం ద్వారా సిద్ధార్థ ఇంగ్లీషుమీడియం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్షా మెటీరియల్ అందించడం జరిగిందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ చేశామని ఆయన తెలిపారు.సీతారామయ్య, నరసింహారావులు దేవస్థానానికి అందించిన సహకారం, గ్రామంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలపై



వక్తలు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు,మద్దుల నారాయణ, ఎం.వెంకటేశ్వరరావు,పాలకుర్తి శివప్రసాద్, చుండూరు మోహనరావు,మానేపల్లి మహాబలేశ్వంరావు,సంధ్యారాణి,ఆలపాటి ఉపేంద్ర,పాలకుర్తి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు సత్కారం

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 28, ప్రభాతవార్త:** విధుల నిర్వహణలో నిబద్ధత,అంకిత భావంతో పనిచేసే అధికారులకు గుర్తింపు లభించడం అభినందనీయమని జడ్పీటీసి తిరువీధుల ఉదయభాస్కరి అన్నారు.బుధవారం భట్టి ప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులను పొందిన మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగి పురం వెంకటేష్, ఉపాధిహామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ రవిలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపిపి డి.వి.లలిత కుమారి మాట్లాడుతూ ప్రతిభావంతులకు తప్పనిసరిగా అవార్డులు



లభిస్తుంటాయని తెలిపారు.అవార్డు గ్రహీతలను ప్రతి ఉద్యోగి ఆదర్శవంతంగా తీసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలోఎంపిడివో ఎస్.వెంకటరమణ,ఎవో సిహెచ్.జలజ,డిప్యూటీ ఎంపిడివో మల్లికార్జునరావు,ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,మల్లేశ్వరరావు,బాలాజీ,మండల పరిషత్,మండల సమైక్య కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**కర్లపాలెం, జనవరి28, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ ఎంతో చేయూతగా ఉండే పాడి పశువుల విషయంలో సీజన్ కి అనుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని గణపవరం పశు వైద్యాధికారి డాక్టర్ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని నర్రవారిపాలెం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ నక్కల శేషాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం పాడిపంటను ప్రోత్సహించడానికి ప్రవేశపెడుతున్న అనేక పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో మొత్తం 55 పశువులకు 70 మేకలకు వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కోటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు విజన్‌తో రాష్ట్రానికి జల్ జీవన్ మిషన్

**నరసరావుపేట,జనవరి 28 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ తో రాష్ట్రానికి జల్జీవన్ మిషన్ స్కీం నిధులు రావటం సంతోషమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉంటూ రాష్ట్ర సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి మేరకు ప్రధాని నరేంద్ర మోడీ జల్ జీవన్ మిషన్ స్కీమును ఏ.పీ కి మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ పథకం కింద రాష్ట్రానికి 27,248 రూపాయల కోట్ల నిధులు రావడం జరుగుతుందన్నారు. గతంలో వైయస్సార్సీపి ప్రభుత్వం రాష్ట్ర వాటా చెల్లించకపోవడంతో కేవలం 425 కోట్లు రూపాయలు మాత్రమే వినియోగం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిపోయిన నిధులు తిరిగి రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలియజేశారు. రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన ఆ నిధులతో పది జిల్లాలకు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసుకునే అవకాశం లభించడం సంతోషమన్నారు. ముఖ్యంగా కరువు జిల్లాలుగా ఉన్నటువంటి రాయల సీమ,ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు అతి పెద్ద ఉద్యాన క్లస్టర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆయా జిల్లాలకు సంబంధించి 20 కి పైగా పెండింగ్ నీటి ప్రాజెక్టులు సైతం ప్రభుత్వం పూర్తి చేయనున్నట్లు నాగోతు సౌరయ్య వివరించారు.



ఇటువంటి బంపర్ ఆఫర్ తో రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి సురక్షిత కులాయి ఏర్పాటుచేసి నీటిని అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే ఎటువంటి ఫలితాలు లభిస్తాయో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా రాష్ట్రానికి చూపించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య పేర్కొన్నారు.

# ఘనంగా వాగ్దేవి జూనియర్ కళాశాల14వ వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట,జనవరి 28 ప్రభాతవార్త :** వాగ్దేవి జూనియర్ కళాశాల 14వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర



అసెంబ్లీ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు, నరసరావుపేట ఎమ్ఎల్ఏ డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు విజ్ఞాన్ గ్రూప్ విద్యాసంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పాల్గొన్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఒత్తిడిని జయించడం ఎలానో సూచనలు చేశారు. పరీక్షలలో మంచి మార్కులు కోసం ఎలా చదవాలి అనే అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్ష లు తెలియచేశారు. గత సంవత్సరాలలో అత్యధిక మార్కులు సాధించిన, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభను కనబరచిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి వారికి మెమెంటోలతో బహుకరించారు. సభా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ వాగ్దేవి విద్యాసంస్థలు విద్యారంగంలో చేస్తున్న సేవలను అభినందించారు. కళాశాల యాజమాన్యం అందిస్తున్న సేవలను వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించటం విశేషమని పేర్కొన్నారు. వాగ్దేవి కళాశాలలు విద్యారంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కాట్ల రామ కోటేశ్వరరావు, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్స్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి. అచ్యుతరావు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**కొల్లూరు, జనవరి 28 (ప్రభాతవార్త) :** మండలంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు బుధవారం ప్రారంభించారు. ఎప్పటి నుంచో మూతపడిన కూరగాయల మార్కెట్ నిర్మించి రైతులకు కూరగాయల వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేమని ఆయన తెలిపారు. తదనంతరం కొల్లూరు భోగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థానం నూతనముగా ఎంపికైన సభ్యులుచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఛైర్మన్‌గా దొడ్డపునేని రమేష్‌ను నియమించారు. తదనంతరం కొల్లూరు మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు పారిశుద్ధ్య రిక్షాలను ఎమ్మెల్యే ఆనందబాబు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం



పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు మండల తహాశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కె.నరసింహారావు, వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వం

## -బియస్‌పి రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు

**గుంటూరు విద్య, జనవరి 28 ప్రభాతవార్త:** బహుజన కులాలైన ఎస్.సి, ఎస్.టి మరియు బి.సి మైనారిటీలపై దాడులతో రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వం పతనం ప్రారంభం అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో బీసిలపై ప్రేమ చూపించి ,బిసిల పార్టీగా చెప్పుకొన్న అధికార తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బిసిలకు రక్షణ చట్టం తెస్తామని కల్లబొల్లి మాటలు చెప్పారు.



అధికారంలోకి వచ్చిన పిమ్మట తమ సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ బిసి సమాజం మొత్తం తమచెప్పు చేతల్లో ఉండే విధంగా దాడులకు పాల్పడటం అనైతిక చర్యలుగా బావిస్తూ ఈ దాడులను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతన్న దాడులపై పార్టీ తరుపున నిరసన కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల ప్రభావం కూటమి ప్రభుత్వం తగిన ప్రతిఫలం పొందుతుందని హెచ్చరించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం సామాన్య కులాలపై దాడులు నిలిపి ఎన్నికల హామీలు అమలు పరుస్తూ బిసి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఏడుకొండలు డిమాండ్ చేశారు.

# కౌన్సిల్ సమావేశంలో సమస్యలు ఏకరువు పెట్టిన కౌన్సిలర్లు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి 28(ప్రభాతవార్త):** జనవరి నెల పురపాలక సంఘ సాధారణ సమావేశం, బుధవారం పట్టణంలోని పాత పురపాలక సంఘ కార్యాలయం నందు, చైర్పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ఇటీవల పట్టణంలోని పినపాడు లో ప్రమాదానికి గురై బ్రెయిన్ డెడ్ అయిన ఇంజనీరింగ్ విద్యార్థి పెరుగు అమర్ బాబు, మృతికి కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, తాను మరణించి మరొక ఆరుగురికి అవయవదానంతో పునర్జన్మ పొందిన అమరబాబు నిజంగా అమరుడేనని,ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



అనంతరం 33 వ వార్డు కౌన్సిలర్ మొఘల్ అహ్మద్ మాట్లాడుతూ పురపాలక సంఘంలో ముస్లిం వర్గానికి చెందిన కౌన్సిలర్లు ఐదుగురితోపాటు ఒక కోఆప్షన్ సభ్యుడు కూడా ఉన్న సరైన గుర్తింపు లేదని, తమ సమస్యలు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేయగా,చైర్పర్సన్ తాడిబోయిన రాధిక తాము అందరికీ అవకాశం మాట్లాడే అవకాశం కల్పిస్తానని,కౌన్సిల్ లో సభ్యులందరూ ఒక్కటేనని,అందరికీ మాట్లాడే అవకాశం ఉంటుందని తేల్చి చెప్పారు. అనంతరం 31 వ వార్డు కౌన్సిలర్ మానస రెడ్డి మాట్లాడుతూ తమ వార్డులోని కోగంటి శివయ్య మున్సిపల్ స్కూల్ నందు టాయిలెట్స్ నిర్మాణం గురించి ప్రశ్నించారు. అనంతరం 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ తమ వార్డులో ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ఐదు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరగా కమిషనర్ స్పందిస్తూ తాను పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మూడో వార్డు కౌన్సిలర్ ఆవుల కోటయ్య మాట్లాడుతూ పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో పురపాలక సంఘం స్థలంలో అనధికార దుకాణం ఏర్పాట్లపై అధికారులు వివరణ కోరగా కమీషనర్ బదులిస్తూ అది ప్రభుత్వం స్త్రీలకు, మహిళా వ్యాపారులకు, స్త్రీ శక్తి పథకం క్రింద కేటాయించిన స్థలం అని కౌన్సిల్ ఆమోదంతోనే నిర్మాణం జరుపుకుంటుందని బదులిచ్చారు.దీంతో ఆవుల కోటయ్య మాట్లాడుతూ ప్రజలు కల్వర్టులపై మురుగు కాలువలపై నిర్మాణాలు చేస్తే పురపాలక సంఘం వారు తొలగిస్తారని అలాంటిది మనమే కల్వర్టులపై దుకాణాలు ఏర్పాట్లు చేస్తే ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలని అధికారులని నిలదీశారు. 17వ వార్డు కౌన్సిలర్ అన్నం పిన్నారావు, తన వార్డులో వీధి కులాయిల్లో మంచినీరు రాకపోయినా పురపాలక సంఘం వారు నీటి పన్ను బకాయిలు కోసం ప్రజలపై ఒత్తిడి తెస్తున్నారని గత సమావేశాల్లోనూ తాను ఈ విషయమై అధికారులకు విజ్ఞప్తి చేయగా ఇంతవరకు స్పందన లేదని దీనికి అధికారులు బాధ్యత వహించాలన్నారు. అనంతరం అజెండాలోని 20 అంశాలను ఆమోదించినట్లు చైర్పర్సన్ తాడిపోయిన రాధిక సమావేశాన్ని ముగించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించి సవరించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ సభ్యులకు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు వివరించారు.202526 సంవత్సరంలో మొత్తం సాధారణ ఆదాయం రు.38,69,81,815 కాగా, మొత్తం మూలధన ఆదాయం రు.25,95,75,185 గా ఉందని,202526 సంవత్సరంలోమొత్తం సాధారణ ఖర్చు రు.35,98,15,000 ఐతే, మొత్తం మూలధన ఖర్చు రు. 39,22,30,185 గా ఉందని, సభ్యులకు వివరించారు.202627సంవత్సరానికి సవరించిన మున్సిపల్ బడ్జెట్ అంచనాలను సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు,ఆరోగ్య అధికారి మొవ్వ ఏసుబాబు, మున్సిపల్ ఇంజనీర్ పి. శ్రీకాంత్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుని ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ

**నకరికల్లు, జనవరి 28 ప్రభాతవార్త ::** నరసరావుపేట పట్టణంలోని బత్తుల మురళి గారి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫిబ్రవరి 1వ తేదీన తాడేపల్లిగూడెంలో ఐవిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా కొనా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా బత్తుల మురళి ముఖ్య అతిథులుగా టీజీ వెంకటేష్ టీజీ భరత్ శ్రీరామ్ తాతయ్య రాజమోళి



గుప్తా ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గౌరవ అధ్యక్షులు దూండి రాకేష్, కోన శ్రీనివాసరావు లుహాజరుకానున్నారు. ఎంతోమందికి సహాయ సహకారాలు చేస్తూ ఎన్నో పదవులు అలంకరిస్తూ ఏకైక వ్యక్తి వారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి స్టేట్ అధికార ప్రతినిధి యక్కల సుజాత పలనాడు జిల్లా అధ్యక్షురాలు నంబూరు లీలాకుమారి ఐవిఎఫ్ ఉపాధ్యక్షులు చీదేళ్ళ అన్నపూర్ణ పిఆర్ఓగా కోటా వాణి సహాయ కార్యదర్శి బత్తుల రాధిక నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో బొగ్గారపు బ్రహ్మానందం, కొత్తమాసు వెంకయ్య, దేవిశెట్టి సుధారాణి తదితరులు పాల్గొన్నారు బత్తుల మురళి అందరికి అభినందనలు తెలిపారు

# కేసులను సత్వర పరిష్కారం చేయాలి

## -డిఎస్పీ జనార్ధనరావు

**పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త:** కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా చూడాల్సిన బాధ్యత స్థానిక పోలీసు అధికారులపై ఉందని తెనాలి డిఎస్పీ జనార్ధనరావు ఆదేశించారు. స్థానిక అర్బన్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన సందర్శించారు. స్టేషన్‌లోని



కేసులకు సంబంధించిన పురోగతిని పరిశీలించారు. సీడీఫైల్స్, ఇతర కేసులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అందుకు సంబంధించి పలు సూచనలు సిబ్బందికి చేశారు. క్రైరేట్‌ను తగ్గించాలన్నారు. విధులు సక్రమంగా నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేవిధంగా స్థానిక అధికారులు కృషి చేయాలన్నారు. అర్బన్ సిఐ లావూరి వీరానాయక్, ఎస్సై లక్ష్మి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సక్రమంగా 75 రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలి

**కొల్లిపర, జనవరి 28, ప్రభాతవార్త:** విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 75 రోజుల జిఎఫ్ఎల్ఎన్ యాక్షన్ ప్లాన్ సవ్యంగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీలత అన్నారు.బుధవారం కొల్లిపర ప్రాథమిక పాఠశాలల్లో 75 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలిచ్చారు. విద్యార్థులలో ఇంగ్లీషు, తెలుగు,గణితంలో ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యా సాధనను పెంపొందించడం లక్ష్యంగా ఎంచుకోవాలని ఝాన్సీలత సూచించారు.75 రోజుల కార్యాచరణ ప్రణాళికలపై ఉపాధ్యా యులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆమె ఆదేశించారు.



# ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ఉద్యోగులకే గుర్తింపు

కొల్లిపర, జనవరి 28, ప్రభాతవార్త:ప్రజల శ్రేయస్సు కోసం చిత్తశుద్ధితో విధులను నిర్వర్తించే ఉద్యోగులకు ఎప్పుడూ గౌరవం



ఉంటుందని ప్రజల మనసులో సుస్థిరస్థానం కలిగి ఉంటారని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ మండల పరిషత్ అధికారులుగా పదోన్నతిపై బదిలీపై వెళ్ళిన అలకనంద, లక్ష్మిలను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపిపి భీమవరపు పద్మావతి ప్రసంగిస్తూ విధుల నిర్వహణలో అంకిత భావంతో కొనసాగితే అందరి మన్ననలను పొందవచ్చునన్నారు. సమాజంలో ప్రజలు మెచ్చేలా పనిచేయడం సంతృప్తినిస్తుందన్నారు.ప్రతి ఉద్యోగి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రభుత్వ పరంగా గుర్తింపు లభిస్తుందని చెప్పారు.ఎంపిడివో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ప్రతి అధికారిలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, డిప్యూటీ ఎంపిడివో దానయ్య,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి,వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో జెసికెవి ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విజయకేతనం

**గుంటూరు విద్య జనవరి 28 ప్రభాతవార్త :** గుంటూరు స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల బి. కాం ఫైనల్ ఇయర్ విద్యార్థిని తుపాకుల నాగజ్యోతి ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ వారు హరిద్వార్ లో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరచి జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ మరియు జూనియర్ స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఇండియా పతకాన్ని సాధించారు. ఈ సందర్భముగా కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం కలిగి పోటీలలో విజయం సాధించడం అభినందించదగిన విషయమని అన్నారు. కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు మాట్లాడుతూ క్రీడల వలన చురుకైన మేధాశక్తి కలిగి ఉంటారని తద్వారా చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించడానికి దోహదపడుతుందని అన్నారు. కళాశాల జాయింట్ సెక్రటరీ మాజేటి ప్రసాద్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సులువుగా పొందవచ్చు అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుండి క్రీడల్లో ఆసక్తి కలిగిన విద్యార్థులను ఆయా విధాలుగా ప్రోత్సహిస్తున్నదని అన్నారు. అనంతరం విద్యార్థిని నాగజ్యోతిని శాలువా కప్పి పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. మరియు విద్యార్థిని నాగజ్యోతి కి ప్రోత్సాహకరంగా నగదు బహుమతిని అందించారు . ఈ సందర్భముగా విద్యార్థిని తల్లిదండ్రులను, కోచ్ క్రముద్దీన్ లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపూజీ కమిటీ అధ్యక్షులు సాదు శివ శంకర రావు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఏ.శ్రీధర్,



వై.చంద్రశేఖర్, మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మేలురకం మిరప సాగుతో రైతులకు సిరుల పంట

మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త: మేలురకం మిరప సాగుతో రైతులకు సిరుల పంట పండుతుందని స్టార్ ఫీల్డ్ ఆర్ఎం హరిబాబు



అన్నారు. బుధవారం మాచర్ల మండలం బెల్లంకొండ వారిపాలెంలో రైతులతో ఆయన క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప సాగులో తామరపురుగు, వైరస్ వ్యాధుల వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. దీని నివారణకు స్టార్ ఫీల్డ్ వారి జిని 2626 హైబ్రిడ్ మిరప రకం రైతులకు ఆశాజనకంగా ఉంటుందని పేర్కొన్నారు. మిరపసాగులో మేలైన విత్తనాలను ఎంచుకోవడంతోపాటు, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా మంచి లాభాలు గడించవచ్చని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎస్ఓ మనోహర్‌రెడ్డి, మాచర్ల డిస్ట్రిబ్యూటర్ పాల్వాయి బ్రహ్మానందరెడ్డి, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి : ఎస్సీ,ఎస్టీ జేఏసీ

**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త:** ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు సాతులూరి మరియదాసు అన్నారు. ఏపీ గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మరియదాసు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యతనిస్తూ, గత 20 ఏళ్లుగా తక్కువ వేతనాలతో సేవలందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కమిటీ నాయకులు కురువెళ్ల జోగారావు సూర్య, మాచర్ల తేజబాబు, మందా ప్రభుదాసులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి ఎండీ సానుకూలంగా స్పందించాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# పిన్నెల్లి సోదరులకు బెయిల్ మంజూరు కావాలంటూ నేడు పూజలు

**కారంపూడి, జనవరి 28 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డికి బెయిల్ మంజూరు కావాలంటూ వైసీపీ కారంపూడి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పల్నాటి ఆరాధ్యదైవం శ్రీవీర్ల అంకాలమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వైసీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.



# సంకటి వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి రూరల్ జనవరి 28 ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన సత్తెనపల్లి రూరల్ మండల జడ్పిటిసి సంకటి నాగేశ్వరమ్మ సామ్సన్ గార్ల కుమార్తె ప్రియాంక గారి వివాహ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త .డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు గారు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి , ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జైపాల్ , లక్కిరెడ్డి భాస్కర్ రెడ్డి, అల్లు శివకృష్ణ రెడ్డి , చల్లా శ్రీనివాస రెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన

**కర్లపాలెం, జనవరి28, ప్రభాతవార్త:** కర్లపాలెం లోని శ్రీ భార్గవి హై స్కూల్ బాల బాలికలకు బుధవారం బాపట్ల ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్లపాలెం ఎస్సై రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర మాట్లాడుతూచిన్న వయస్సు లోనే మాదక ద్రవయ్య లపై అవగాహన కలిగి వాటికీ దూరంగా ఉండాలి. డ్రగ్స్ గంజాయి వంటివి తీసుకుంటే మీ జీవితాలపై ప్రభావం చూపుతుందన్నారు. అ తరువాత మీ జీవితం నాశనం అవుతుందని ఆయన తెలిపారు. మత్తు పదార్థాలు సేవించడం వలన విద్యార్థి దశలోనే మత్తుకు బానిసై మీరు చేరుకోవలసిన లక్ష్యం చేజారిపోతుందని ఆయన తెలిపారు.మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ గంజాయి సేవిస్తే 1972 కి కాల్ చేయాలనీ మీ వివరాలు గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో బాపట్ల ఈగల్ టీమ్, పాఠశాల డైరెక్టర్ పి వెంకట సురేష్, ప్రధానోపాధ్యాయూ రాలు లక్ష్మీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా పూర్తయిన నవరాత్ర పూర్ణాహుతి

**పిట్టలవానిపాలెం,జనవరి28,ప్రభాతవార్త:** మండల పరిదిలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో



రాజ్యశ్యామల నవరాత్ర మహోత్సవముల ముగింపు పూర్ణాహుతి కార్యక్రమం బుధవారం అత్యం వైభవంగా పూర్తయిందని ఆలయ ఈఒ జి నరసింహామూర్తి తెలిపారు. ముందుగా అమ్మవారికి మంగళ వాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ గావించి ధూపసేవ, సహస్రనామార్చన కార్యక్రమం జరిపి భక్తుల జయ జయ ధ్వానాలతో ప్రధాన హోమము పూర్ణాహుతి జరిపించామన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. వారికీ అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయటం జరిగిందని తెలియపరచారు. ఈ సందర్భంగా తెనాలికి చెందిన రాంగిశెట్టి రమేష్ బాబు రచించి సమర్పించిన రావమ్మా రావమ్మా అనే పాటను పిట్టలవానిపాలెం మండలతహసిల్దార్ డీ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమం లో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర రెడ్డి, ట్రస్ట్ సభ్యులు వక్కలగడ్డ ప్రసాదు పట్టాభిరామారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# యంగ్ ఇన్నోవేటర్స్ లీగ్ "లో వివా విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య జనవరి 28 ప్రభాతవార్త :** పంజాబ్ రాష్ట్రంలోని మొహాలిలో గల ప్రతిష్టాత్మక ప్లాక్షా యూనివర్శిటి నిర్వహించిన "యంగ్ ఇన్నోవేటర్స్ లీగ్ " పోటీల నందు నందు వివా విద్యార్థులు బండి మిత్రశ్రీ, అక్కినేని రన్విత రూపొందించిన " స్మార్ట్ సెల్ఫ్ క్లీనింగ్ యూరినల్ సిస్టమ్ యూజింగ్ ఫోటో కేటాలసిస్ ఫర్ సస్టెనబుల్ శానిటేషన్" ప్రథమ స్థానం సాధించినట్లు వివా ది స్కూల్ వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహాదేవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా 680కుపైగా పాఠశాలలు ఈ లీగ్ నందు పాల్గొనగా వివా విద్యార్థులు ప్రథమ బహుమతి దక్కించుకున్నట్లు తెలిపారు. అవిష్కరణాత్మక ఆలోచన, శాస్త్రీయ విశ్లేషణ, సామాజిక ప్రయోజనం, భవిష్యత్తు రూపకల్పన వంటి అంశాలను న్యాయనిర్ణేతలు పరిగణలోనికి తీసుకొని ఈ ప్రాజెక్టుకు ప్రథమ స్థానం కల్పించారని తెలిపారు. పబ్లిక్ శానిటేషన్ రంగంలో రోజువారీగా ఎదురయ్యే సమస్యలు నీటి వృధా, అపరిశుభ్రత, క్రిముల పెరుగుదల వంటి సమస్యలను పరిష్కరించడానికి కాంతి ప్రభావంతో ఫోటో కెటాలసిస్ విధానంతో యూరినల్ ఉపరితలాలను ఆటోమేటిక్ గా శుభ్రం చేసే ఆవిష్కరణకు ఈ ఎగ్జిబిషన్ నందు ప్రథమ బహుమతి లభించిందని వివరించారు. అనంతరం మిత్రశ్రీ, రన్వితను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, పాలక సభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యుష, డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కె.ఎస్ రావు. ప్రిన్సిపాల్ సి.హెచ్ సరళ, ప్రాజెక్ట్ మెంటర్ వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు అభినందించారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

## విజ్ఞాన్స్ ఇంచార్జి వీసి ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్

**పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త:** రక్తదానం ప్రాణదానంతో సమానమని, విద్యార్థులు అందరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలోఆయన ముఖ్య



అతిథిగా పాల్గొని మాట్లాడారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్(జీజీహెచ్), తెనాలి ఈజీహెచ్, గుంటూరులోని నీడ్స్ బ్లడ్ బ్యాంక్, తలసేమియా బ్లడ్ బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమానికి గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్(జీజీహెచ్)నుంచి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ నాయక్, తెనాలి జీజీహెచ్ నుంచి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జీ.రాధాభాయ్, గుంటూరులోని నీడ్స్ బ్లడ్ బ్యాంక్ నుంచి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి శ్రీ, గుంటూరులోని తలసేమియా బ్లడ్ బ్యాంక్ నుంచి డాక్టర్ మణికంఠ హాజరయ్యారు. విజ్ఞాన్స్ ఇంచార్జి వీసీ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు, థలసేమీయా వంటి వ్యాధులతో బాధపడే రోగులకు రక్తం అత్యవసరంగా అవసరమవుతుందన్నారు. రక్తాని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదన్నారు. మనుష/లు దానం చేసినప్పుడే రక్తం అంబాటులోకి వస్తుందన్నారు. రక్తదానం చేసిన తర్వాత శరీరం కోల్పోయిన రక్తాన్ని సుమారు 48గంటల్లో తిరిగి భర్తీ చేకొంటుందని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదన్నారు. దాతకు మానసిక సంతృప్తి కూడా కలుగుతుందన్నారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంమే కాకుండా తమ స్నేహితులు, కటుంబ సభ్యులను కూడా ఈ మహత్తర సేవలో భాగస్వాములను చేయాలని కోరారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పీఎంవీ రావు, లారా ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు బూడిద తెగులు నివారణపై దృష్టి పెట్టాలి

## మండల వ్యవసాయా విస్తరణాధికారి శ్రీకాంత్

**పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త:** అపరాల పైరులో అక్కడక్కడా బూడిద తెగులు కనిపిస్తుందని, దీని నివారణపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ సూచించారు.



మండల పరిధిలోని సీతారామపురం, ఉప్పరపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బూడిద తెగులు నివారణకు మైకోబుటానిల్(ఇండెక్స్) ఎకరాకు 100గ్రాములు పిచికారి చేయాలన్నారు. వైరస్ తెగుళ్ళు, తెల్లదోమ, తామర పురుగులు ద్వారా కలుపు మొక్కనుండి పంట మొక్కలకు వ్యాపిస్తాయని, దీని కోసం గట్లు మీద కలుపు లేకుండా చూసుకోవాలన్నారు. తెల్లదోమ నివారణకు ఎకరాకు 20పసుపు రంగు జిగురు అట్టలు కర్రలకు కట్టి పొలంలో అక్కడక్కడా పెట్టాలన్నారు. ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బి.శివ తేజస్విని, బి.ప్రీతి, సీతారామపురం గ్రామ సర్పంచి చుండి పద్మావతి, ఎంపిఈఓ సింహాద్రి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త:** ప్లాస్టిక్ రహిత సమాజస్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు.



పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో సోదాలు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ గ్లాసులు, క్యారీబ్యాగ్‌లను గుర్తించారు. గుర్తించిన షాపుల యజమానులకు జరిమానా విధించారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే దుకాణాలకు సంబంధించిన లైసెన్సలను రద్దు చేస్తామని హెచ్చరించారు. గృహ యజమానులు చెత్తా చెదారాలను రోడ్డుపైన, కాలువల్లో పడవేయవద్దని, తడిపొడి చెత్తలను వేర్వేరుగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు.

# రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలి

## -మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి 28,ప్రభాతవార్త:** రబీ సీజన్‌లో పంటలు వేసిన రైతులు తప్పని సరిగా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని కోరారు. చేబ్రోలు మండల పరిధిలోని కొత్తరెడ్డిపాలెం, పాతరెడ్డిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ ఈక్రాప్ బుకింగ్ లో వచ్చిన కొత్త మార్పులను రైతులకు తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయ కులు మీ పొలానికి వచ్చే ముందు రోజే మీకు సమాచారం ఇస్తారని, రైతులు ఈ విషయాన్ని గుర్తించి సిబ్బందికి సహకరించి నూరుశాతం ఈక్రాప్ బుకింగ్ పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. రైతులు ఈ క్రాప్‌బుకింగ్‌లో సంతృప్తి చెందనట్లయితే గ్రీవెన్స్ నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# మిరపలో నల్లతామర తెగులు నివారణకు రైతులు శ్రద్ధ పెట్టాలి

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి 28,ప్రభాతవార్త:** మిరప పైరులో నల్లతామర తెగులు కనిపిస్తుందని, దీని నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉద్యానశాఖాధికారి శ్రీమాన్వి



సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమాన్వి మాట్లాడుతూ దీని నివారణకు ఉద్యానశాఖాధికారుల సూచనల మేరకు పురుగు మందులను వాడాలన్నారు. రైతులు సామూహికంగా ఎకరానికి 40నుంచి 50జిగురు అట్టలు మొక్క ఎత్తుకు దగ్గరగా పెట్టుకుంటే దీనిని అరికట్టవచ్చున్నారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు బావేరియా బేసియానా, లీఖాని సీలియం అనే జీవ సిలీంద్ర నాశనలను ఐదు గ్రాముల లీటర్ నీటికి జిగురుతో కలిపి పిచికారి చేయాలన్నారు. ఎకరానికి బ్రోఫ్లానిలైడ్ 300గ్రాములు, ఎల ఎస్‌సి34 మిల్లీ లీటర్లు ఫ్లుక్సా మెటామైడ్ పది ఈసి160మిల్లీలీటర్ల పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, రైతే సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ జనవరి 28(ప్రభాతవార్త):** పారిశుధ్యపనుల్లో సిబ్బంది అలసత్వం వద్దని,అలాగే పనుల్ని వాయిదా వేయవద్దని,మున్సిపల్ ఆరోగ్యశాఖాది . కారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు,




పాఫిశుధ్య కార్మికులకి సూచించారు.బుధవారం పట్టణంలోని 7వ పారిశుధ్య డివిజన్,వివిఎస్ఆర్ కళాశాల ఏరియా,గంగానమ్మ పేటలోని భవనం వారి వీధి,బ్యాండ్ మస్తాన్ బజార్ ఏరియాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పను లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పారిశుద్యం పనులపై ప్రజలనుండి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు.

# బాధ్యత గల అధికారిగా తహశీల్దార్ గోపాలకృష్ణ గుర్తింపు

## అభినందనలు తెలిపిన కార్యాలయ సిబ్బంది

**తెనాలి టౌన్ జనవరి28(ప్రభాతవార్త):** ప్రజా సమస్యల పట్ల అధికారి బాధ్యతగా వ్యవహరించి నప్పుడే సరైన గుర్తింపు లభిస్తుందని తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ తహశీల్దారుగా జిల్లా కలెక్టర్ నుంచి పురస్కారాన్ని అందుకున్న నేపథ్యంలో, కార్యాలయ సిబ్బంది ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తెనాలి యూనిట్ అధ్యక్షులు వి. భిక్షాలు మాట్లాడుతూ, దాదాపు 140 సంవత్సరాల క్రితం ఏర్పాటైన కార్యాలయ భవనాన్ని ఆధునీకరించటంలో తహశీల్దార్ తనదైన గుర్తింపు పొందారని తెలిపారు.ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెనాలి అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్ మాట్లాడుతూ, ఒక రౌడీషీటర్ ను పోలీసులు బైండోవర్ నిమిత్తం తహసిల్దార్ వద్ద హాజరుపరచగా, మండల మ్యాజిస్ట్రేట్ హోదాలో నేరుగా రిమాండ్ విధించటం ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు పోలీసు శాఖలో కూడా చర్చనీయాంశం కావడం విశేషమన్నారు.తహసిల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ గుర్తింపు రావడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనను ప్రత్యేకంగా అభినందించడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు.సన్మాన గ్రహీత తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ మాట్లాడుతూ, సందర్శకుల సమస్యలపై బాధ్యతగా వ్యవహరించాలని, తన సిబ్బంది కూడా అదే విధంగా పనిచేయాలని, అప్పుడే ప్రజలలోను, అధికారుల నుంచి తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు . అనంతరం సిబ్బంది తహశీల్దారును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ దరియావలి, ఎలక్షన్ డిటి ఎంవి.ప్రసాద్, ఆర్ఐ యు.జాన్,ఎఎస్ఓ బి. వాసుబాబు,సర్వేయర్ ఎం. శ్రీనివాసరావు,జూనియర్ అసిస్టెంట్ రాధిక,విఆర్వోలు కొత్త జార్జి థామస్,కె.మహేష్, వి.నాగేశ్వరరావు,ఆర్. సౌజన్య, డి.ప్రసన్న,డి.లక్ష్మీ, ఎస్.శ్రీనివాసరావు,విలేజ్ సర్వేయర్ శ్రావణి,విఆర్ఎ పి.శ్యామ్ ప్రసాద్,ఎస్.శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మపూడి గ్రామంలో ఉన్నత భారత్ అభియాన్

**మంగళగిరి, జనవరి 28, ప్రభాతవార్త:** దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉన్నత భారత్ అభియాన్ సెల్ సమన్వయంతో, కళాశాల జాతీయ సేవా పథకం బృందం మద్దతుతో నిర్వహించారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రేఖా నరేష్ బాబు ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను వివరిస్తూ విద్యార్థులు నిర్వహించబోయే సర్వేను సమర్థవంతంగా చేపట్టడానికి అవసరమైన సూచనలు అందించారు.మీరు చేసే గ్రామ సర్వే భవిష్యత్తు గ్రామ అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. నిజాయితీగా, బాధ్యతతో పనిచేయాలి" అని ఆయన విద్యార్థులకు సూచించారు.తుమ్మపూడి గ్రామ కార్యదర్శి ఏ రవి కుమార్ , వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జె ప్రసన్న లక్ష్మి విద్యార్థులకు సర్వే మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎమ్ శాంతి, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ సిహెచ్. నాగేశ్వరరావు, ఎస్. బ్లెస్సీ, బి. తేజా వివేక్, జి. హర్ష వర్ధన్ పాల్గొని స్టూడెంట్ టీమ్స్ కు బాధ్యత వహించారు.అదేవిధంగా దుగ్గిరాల ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, తుమ్మపూడి గ్రామ సర్పంచ్ షేక్ అజీజున్, ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం షేక్




హుస్సేన్, గోపాలకృష్ణ తదితరులు ఉన్నత భారత అభియాన్ విద్యార్థులను వారి బృందానికి అభినందనలు తెలిపారు.తొలుత ఉదయం ఓరియంటేషన్, సర్వే మార్గ దర్శకాలు ఇవ్వగా, మధ్యాహ్నం ఫార్మ్-డి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ సర్వే నిర్వహించారు. అదేవిదంగా ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని బాల బాలికలకు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యము, జీవిత లక్ష్యాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి , ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు

# ఈద్గాను శుభ్రపరచండి

## కమిషనర్‌కు ముస్లిం సోదరుల వినతి

**తెనాలి మున్సిపాలిటీ జనవరి 28(ప్రభాతవార్త):** ఫిబ్రవరి 3వ తేదీన జరగబోయే షబ్ఎబరాత్ అనేది ముస్లింల పవిత్ర రాత్రి కావున ముస్లిం సోదరులు షబ్ఎబరాత్ ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేలా చెంచుపేట లోని ఈద్గాని శుభ్రపరిచి అలానే విద్యుత్ స్తంభాలు మరియు విద్యుత్ దీపాలను సరి చేయాలని కోరుతూ పట్టణ మునిసిపల్ కమీషనర్ రామఅప్పల



నాయుడు ని కలిసి వినతిపత్రం అందించిన తెనాలి పట్టణ జనసేన పార్టీ మరియు టీడీపీ పార్టీ ముస్లిం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ జాకీర్ హుస్సేన్, తెనాలి పట్టణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ నాసర్, ఈద్గా ప్రెసిడెంట్ షేక్ జానీ (మైక్ జానీ) ఈద్గా సెక్రటరీ షేక్ అబ్దుల్ ఖదీర్, వైస్ ప్రెసిడెంట్ షేక్ కాలేషా, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ పటాన్ నాగూర్, జనసేన నాయకులు షేక్ కరీమా,తెలుగుదేశం నాయకులు షేక్ రబ్బానీ షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన పెంచుకోవాలి

వట్టిచెరుకూరు, జనవరి 28, ప్రభాతవార్త : శాస్త్రీయ పశు యాజమాన్యంపై పశు యజమానులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని వట్టిచెరుకూరు పశువైద్యాధికారి డాక్టర్ కె.కోటేశ్వరమ్మ పేర్కొ



న్నారు. మండలంలోని అతి పెద్ద మేజర్ పంచాయతీ ముట్లూరు గ్రామంలో బుధవారం పశు సమర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి కోటేశ్వరమ్మ పాల్గొని మాట్లాడుతూ..ప్రతికూల వాతావరణ పరిస్థితిలలో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశు పోషణ నుకొనసాగించవచ్చని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో శాస్త్రీయ పశుపోష ణపై అవగాహన పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఈనెల 19వ తేదీ నుండి నెలాఖరి వరకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు సంపదకు మంచి గుర్తింపు ఉందన్నారు. పెయ్య దూడల ఉత్పత్తి పెంపుకోసం 50 శాతం రాయితీతో లింగ నిర్ధారిత వీర్య నాళికలను రూ.150లకే అందిస్తుందని వివరించారు.ఈ శిబిరాల ద్వారా రైతులకు పశు వుల ఆరోగ్యం, వ్యాధుల నివార ణ, చికిత్సలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. శిబిరంలో పశువైద్య చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, కృత్రిమ గర్భధారణ సేవలు, పశువ్యాధుల నిర్ధారణ పరీక్షలు వంటి సేవలు అందించ నున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరైతు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 18 గేదెలు, 22దూడలు, 200 గొర్రెలకు నత్తల నివారణ మందు, 16 పశువులకు గర్భకోశా నివారణ చికిత్సలు ఈ శిబిరం ద్వారా అందించామని తెలియజేశారు. కార్యక్రమంలో జేవివో యూన్సీ రాణి, ఏహెచ్ఏలు హేమలత, సతీష్, ఎల్ఎస్ఏ పాల్ ప్రసాద్, ఓఎస్ పెదబాబు, 20మంది పశు యజమానులు, పాల్గొన్నారు.

# నేడు కిట్స్‌లో మెగా జాబ్ మేళా

**వట్టిచెరుకూరు, జనవరి28,ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజక వర్గం, వట్టిచెరుకూరు మండలం, వింజనంపాడు గ్రామ పరిధిలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేడు మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తు న్నట్లు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కొండా సంజీవరావు, స్కిల్ డెవలప్మెంట్ ప్రత్తిపాడు నియోజకవర్గం కోఆర్డినేటర్ బి.రవికుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారంతో నిరుద్యోగుల కోసం మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పరిసర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా ఉదయం గం.9.30 ని.ల నుండి సాయంత్రం గం.4ల వరకు జరుగుతుందని వివరించారు.పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, బి ఫార్మసీ మరియు ఎంబీఏ విద్యా అర్హతలుండి, వయస్సు18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 30కంపెనీలు హాజరవుతున్నట్లు, వీటిలో 1000 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మీకు నచ్చిన కంపెనీలో ఉద్యోగం పొందుటకు హెచ్ టిటిపిఎస్ :// నైపుణ్యం డాట్ ఏపీ డాట్ జివోటి డాట్ ఇన్/ యూజర్ లింకు ద్వారా అభ్యర్థులు తమ పేరులను ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాకు అభ్యర్థులు తప్పనిసరిగా బయోడేటా కాఫీతో పాటు, విద్యా అర్హతల ధ్రువపత్రాలు, ఫార్మా డ్రెస్‌లో హాజరుకావాలని సూచించారు.మరిన్ని వివం ములకు నైపుణ్యాభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్లు బి.రవికుమార్63042 92828,ఏ.రామకృష్ణారెడ్డి 7731982861 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

# భగవద్గీత పారాయణం

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 28, ప్రభాతవార్త:** భట్టిప్రోలులోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో బుధవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా భగవద్గీత 9 అధ్యాయాలు పారాయణం చేసినట్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పెనుగొండ నాగరాజకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మావతి,ఎస్.మాధురి, ఎం.శైలజ కుమారి, టి.వి.నాగకన్యక, టి.మణి,టి.మాధవి, బి.కె.కుమారి ,ఎం.శశికళ,బి.శ్రీలక్ష్మి,బి.రోజారమణి పాల్గొన్నారు.

# ఆత్మకూరు పారిస్ నూతన దేవాలయ ప్రతిష్టారాదన మహోత్సవం

**మంగళగిరి, జనవరి 28, ప్రభాతవార్త:** మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘము ఆత్మకూరు పారిస్ నూతన దేవాలయము ప్రతిష్టారాదన మహోత్సవాలలో వైకాపా మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి , మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ హాజరై ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు గ్రామ అధ్యక్షులు శ్యామ్, మంగళగిరి మండల కార్యవర్గ సభ్యులు మానం నాగేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు ప్రేమ్ చంద్, గుంటూరు జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, మంగళగిరి మండల వాలంటీర్స్ విభాగ అధ్యక్షురాలు నీలిమ, గ్రామ సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి, ఎం ఏసుదాస్, బుర్ర సాంబయ్య, ఎం బాబు, ఎన్ ఏసు పాదం, రత్నకోటి, కే ఏసోబు, సత్యానందం, ఎం వెంకటేశ్వరరావు, దారా గురునాథం, గుంటూరు జిల్లా



ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, మంగళగిరి నియోజకవర్గ బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు దర్శి రమేష్, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆర్దల చిన్నారి యాదవ్, పెదవడ్లపూడి గ్రామ అధ్యక్షులు గుర్రం భరత్, మంగళగిరి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి బాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

**పెదనందిపాడు జనవరి 28 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగాన్ని ఇబ్బంది పెట్టే చర్యలకు వ్యతిరేకంగా జనవరి 29 నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు గుంటూరులో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు



జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు పిలుపునిచ్చారు. బుధవారం పెదనందిపాడు.కాకుమాను మండల గ్రామాలలో సమావేశాలను జయప్రదం చేయాలని ఆటో మైక్ ప్రచారం, కర పత్రాల పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. పెదనంది పాడు మండలంలోని నాగులపాడు, పుసులూరు, పమిడివారి పాలెం, కట్రపాడు, గోగులమూడి, రావిపాడు, జి జి పాలెం, ఏబీ పాలెం, వరగాని, పాలపర్రు, అన్నవరం, ఉప్పలపాడు, రాజుపాలెం, అన్నపర్రు గ్రామాలలో, కాకుమాను మండలంలోని కొమ్మూరు, గార్లపాడు, పెద్దివారిపాలెం, కాకుమాను, కొండపాటూరు, బి కే పాలెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటశివరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టాక 15 సంవత్సరాల కాలంలో రైతాంగ వ్యతిరేక విధానాలను తీసుకువచ్చిందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారా దత్తం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేసిందన్నారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా రైతు సంఘాల నాయకులు, ప్రతినిధులు గుంటూరులో జరిగే సెమినార్లో రైతాంగ సమస్యలపై చర్చించేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు వెంటనే చేపట్టి పనులు త్వరితగతిన చేపట్టాలని కోరారు. నల్లమడ వాగు ముంపు నివారణకు నిధులు కేటాయించి వాగు కట్టలు బలోపేతం చేయాలన్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేసేందుకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు,కందుల శ్రీనివాసరావు, రైతు సంఘం నాయ కులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, కన్నెగంటి చంద్ర రావు, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు ప్రక్రియ జరిగే విధానంపై ఆకస్మిక తనిఖీ

**కాకుమాను జనవరి 28(ప్రభాత వార్త):** మండల పరిధి కొమ్మూరు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి ఈ పంట నమోదు ప్రక్రియ జరిగే విధానం పరిశీలించడానికి ఆకస్మిక తనిఖీ చేసినారు. ఈ పంట నమోదు కార్యక్రమం గురించి రైతులకు వివరించినారు. ఈ పంట నమోదు ఏవిధంగా జరుగుతుంది అని ఫీల్డ్ కొచ్చి పరిశీలించినారు.



రైతులందరూ కూడా తప్పనిసరిగా 20-2 -2026లోపు పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓవి. సుధాకర్, ఎడిఎ రామకోటేశ్వరీ,ఎఇఓ అనిల్ కుమార్, విఎఎ జరీనా, గ్రామ రైతులు పాల్గొన్నారు

# ప్రజ్ఞ పాఠశాల విద్యా సేవలు ప్రశంసనీయం

## మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య

**గుంటూరు విద్య జనవరి 28 ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి ప్రజల విద్యాభివృద్ధి కోసం రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసి విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజ్ఞ పాఠశాల అత్యున్నత విద్యా ప్రమాణాలు నెలకొల్పటం ప్రశంసనీయమని పొన్నూరు మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య పేర్కొన్నా రు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞా పాఠశాలలో 27 భాషలలో రెండు చేతులతో ఒకేసారి వ్రాయగల సవ్యసాచి అనేక ప్రపంచ రికార్డులు సాధించిన సంఘరాజు అశ్విని, చదువుల డాక్టర్ భాస్కర్ రాజులచే వారం రోజుల పాటు విద్యార్థులకు రెండు చేతులతో వ్రాసే శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ క్లినికల్ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ని కంప్యూటర్స్ ఆవిష్కరణలు జరిగిన మానవ మేధస్సుకు ఏదీ సాటి రాదన్నారు. విద్యార్థి దశలో వారు అనుకున్నది ఏదైనా సాధించగలరనేందుకు ప్రజ్ఞా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఆంగ్ల హిందీ తెలుగు భాషలలో పూర్తిస్థాయి పట్టు సాధించడం తోపాటు గణితము, సైన్స్ రంగాలలో కూడా జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు గెలుచుకోవటం అభినందనీయ మని తెలియజేశారు. పాఠశాల కరస్పాం డెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ 123 మంది విద్యార్థులకు రెండు చేతులతో మూడు భాషలలో వారం రోజులపాటు శిక్షణ అందిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



